బీఈ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 6: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (ఏఐసీటీఈ), బీఈ (సీబీసీఎస్) బీఈ (నాన్ సీబీసీఎస్) బ్రిడ్జి కోర్సుల రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈనెల 16వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 19వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

ఎండీహెచ్ఎం పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 6: ఓయూ పరిధిలోని మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎండీహెచ్ఎం మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

పార్ట్ టైం లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 6: ఓయూ ఆర్ట్స్ కళాశాలలోని లైబ్రెరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ విభాగంలో పార్ట్‌టైం లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంలిబ్ ఐఎస్సీ కోర్సును బోధించేందుకు అర్హులైన వ్యక్తుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులతో పీజీ పూర్తి చేయడంతో పాటు నెట్, సెట్‌లో అర్హత సాధించాలి లేదా పీహెచ్‌డీ పూర్తి చేసి ఉండాలని న్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 10వ తేదీ సాయంత్రం అయిదు గంటలలోపు తమ దరఖాస్తులను తమ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా నియామకాలు చేపడతామని స్పష్టం చేశారు.

నియంత, నిర్బంధ పాలన

- పలు డివిజన్లలో కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకుల గృహనిర్బంధం
- అక్రమ అరెస్టులను నిరసించిన నేతలు

అడ్డగుట్ట కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి ఇంటి వద్ద పోలీసులు

జయసింహ బయటకు వెళ్లకుండా అడ్డుకుంటున్న పోలీసులు

మెట్టుగూడ కార్పొరేటర్ రాసురి సునీతను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ హేమలత, బీఆర్ఎస్ నాయకులు

సికింద్రాబాద్, డిసెంబర్ 6: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, నాయకులను అక్రమంగా హౌస్ అరెస్టు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా చలో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనకు పార్టీ పిలుపు నిచ్చిన సందర్భంగా నాయకులను శుక్రవారం అక్రమ హౌస్ అరెస్టులు చేశారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మా రావుగౌడ్‌తో పాటు సికింద్రాబాద్ కార్పొరేటర్లు హేమ, శైలజ, ప్రసన్నలక్ష్మిని అక్రమ హౌస్ అరెస్టులు చేశారు. అర్ధరాత్రి 2 గంటలకు తమ ఇండ్లను చుట్టుముట్టడం నియంత పాలనకు నిదర్శనం అని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసులు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం,అరెస్టులు చేయడం,తమ నాయకుల ఇండ్ల దగ్గర ప్రహరాకాయడం మాత్రమే పనిగా పెట్టుకున్నారని కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేవారు. ఈ సందర్భంగా పోలీసులకు తెలియజేస్తున్నా రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు,లైంగిక వేదింపులకు గురవుతున్న వారిని రక్షించండి వారికి భరోసా ఇవ్వండి అని కార్పొరేటర్ హేమ అన్నారు.మమ్మల్ని ఈ ప్రభుత్వం ఎంత వేధించిన అక్రమ కేసుల్లో బనాయించిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలకు నేర వేర్చే వరకు మేం ప్రశ్నిస్తూనే ఉంటాం అన్నారు.మాకు పోరాటాలు కొత్త కాదు మాకు కేసులు కొత్త కాదు అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆమె హెచ్చరించారు.

బౌద్ధనగర్ కార్పొరేటర్..

కార్పొరేటర్ కంది శైలజ ఇంటి వద్ద పోలీసులు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 6: రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోందని బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ మండిపడ్డారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా ట్యాంక్‌బండ్‌పై అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో తమ ఇళ్లను పోలీసులు చుట్టుముట్టి నిర్బంధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్..

బన్సీలాల్‌పేట్: గాంధీనగర్ పోలీసులు బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కె.హేమలత, బీఆర్ఎస్ నాయకుడు కె.లక్ష్మిపతి, ఇతర కార్యకర్తలను శుక్రవారం హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం పీఎస్‌కు తీసుకువెళ్లారు.

నామాలగుండులో కార్పొరేటర్ హేమ

ఇదిరమ్మ పాలన అంటే ఇదేనా: జయసింహ

చిక్కడపల్లి: ఇదిరమ్మ పాలన అంటే ఎమర్జెన్సీ రాజ్యం అనే విధంగా రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ యువ నేత ముఠా జయసింహ మండిపడ్డారు. శుక్రవారం బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ హయాంలో నిర్మిచిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించేందుకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకొని గృహ నిర్భందం చేశారు. దీంతో ఆయన ఇంట్లోనే అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించేంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రజా పాలనా కాదని నిర్భంద పాలన అని మండిపడ్డారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదేశాల మేరకు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళలర్పించి, రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు బయలుదేరుతుండగా హౌస్ అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రశించే గొంతుకలను నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. మూషీరాబాద్‌లోని 6 డివిజన్లకు సంబంధించిన బీఆర్ఎస్ అధ్యక్షులు రాకేశ్‌కుమార్, వల్లాల శ్యామ్‌యాదవ్, శ్రీధార్‌రెడ్డి, వై.శ్రీనివాస్, శంకర్‌ముదిరాజ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వల్లాల శ్రీనివాస్‌యాదవ్, అరుణ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, పున్న సత్యనారాయణ, మహ్మద్‌అలీ, సురేందర్, యూనీస్, చందు, పాశరవి, సాయి కుమార ప్రభాకర్, శ్రీకాంత్‌యాదవ్, చేన్ల మధు, చందు, సాయియాదవ్, చీకోటి సాయికుమార్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం ఖూనీ

ప్రశ్నించిన వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నగేశ్ ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని ఆయన మండిపడ్డారు. శుక్రవారం ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

అరెస్టు అప్రజాస్వామికం

అడ్డగుట్ట: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలపై అక్రమంగా కేసులు బనాయించి అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ ఆ పార్టీ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీంతో ముందస్తుగా అడ్డగుట్ట కార్పొరేటర్‌ను తుకారాంగేట్ పోలీసులు శుక్రవారం హౌస్ అరెస్టు చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ పోరాటాల, ఉద్యమం నుంచి పుట్టిన బీఆర్ఎస్ పార్టీ అరెస్టులకు భయపడదని ఆమె అన్నారు.

మెట్టుగూడ కార్పొరేటర్..

నిరసన కార్యక్రమాల్లో పాల్గొనకుండా ముందస్తుగా మెట్టుగూడ కార్పొరేటర్ రాసురి సునీతను చిలకలగూడ పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున గృహ నిర్భందం చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను కీలుబొమ్మలను చేసి ఆడిస్తుందని ఆమె ఈ సందర్భంగా ఆరోపించారు.

అంబేద్కర్‌కు అవమానం.. పోలీసులకు ఫిర్యాదు


లాలాగూడ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న మెట్టుగూడ కార్పొరేటర్ సునీత, తదితరులు

అడ్డగుట్ట, డిసెంబర్ 6: బీఆర్ అంబేద్కర్‌ను అవమానించేందుకు కాంగ్రెస్ నాయకులు మెట్టుగూడ చౌరస్తాలో ఆయన విగ్రహానికి అడ్డుగా ప్రజాపాలన బ్యానర్‌ను కట్టారని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత మండిపడ్డారు. అంబేద్కర్‌ను అవమానించే విధంగా బ్యానర్ కట్టిన కాంగ్రెస్ నేతలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్పొరేటర్ దళిత సంఘాల నేతలతో కలిసి శుక్రవారం లాలాగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అడ్డుగా బ్యానర్ కట్టడం కాంగ్రెస్ నేతల అహంకార దోరణికి నిదర్శనమని ఆమె అన్నారు. రాజ్యాంగ ప్రదాత పట్ల కాంగ్రెస్ నేతలకు ఇసుమంతైనా గౌరవం లేదనడానికి ఈ సంఘటన నిదర్శనమన్నారు. కారకులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

సెల్ టవర్ నిర్మాణంపై ఆందోళన

అమీర్‌పేట్, డిసెంబన్ 6: సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ప్రధాన రహదారిపై ఎస్ఆర్టీ 707 భవంతిపై నిర్మితమవుతున్న సెల్ టవర్ స్థానికులను ఆందోళనకు గురి చేస్తోంది. టవర్ వల్ల ఏర్పడే రేడియేషన్ అటుంచితే, అసలు చిక్కంతా ఆ భవంతి నిర్మాణ నాణ్యతపైనేనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అతి తక్కువ విస్తీర్ణంలో అయిదు అంతస్తులతో ఉన్న నిర్మాణాలపై టవర్ నిర్మాణాలు జరుగుతుండడమే స్థానికులను ఆందోళనకు గురి చేస్తోంది. ఈదురు గాలులు బలంగా వీస్తే టవర్ కుప్పకూలడం ఖాయమని ఆందోళన చెందుతున్నారు. ఇదే రహదారిపై నాణ్యతా లోపాలతో నిర్మితమైన ఓ సెల్‌టవర్ గతంలో పక్క భవంతులపై కుప్పకూలి పెద్ద ఉపద్రవాన్నే సృష్టించిన విషయాన్ని స్థానికులు ఉదహరిస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే ఎస్ఆర్టీ 707పై జరుగుతున్న నిర్మాణాల నాణ్యత ప్రమాణాలను పరీక్షించాలని, నాణ్యత లోపాలు ఉంటే వెంటనే నిర్మాణాలను నిలిపి వేయాలని కోరుతూ సనత్‌నగర్ నివాసితుల సంఘం ప్రతినిధులు జీహెచ్ఎంసీ కమిషనర్, సీసీపీ, జోనల్ కమిషనర్, జోనల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీలను కలిసి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు.

ఓ భవంతిపై సెల్ టవర్ నిర్మాణాలు

వీఆర్ఏలను తిరిగి రెవెన్యూలోకి తీసుకోవాలి

చిక్కడపల్లి, డిసెంబర్ 6: పూర్వ రెవెన్యూ ఉద్యోగులను వెనక్కి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి చెప్పారు. గత ప్రభుత్వంలో వార్డ్ అఫీసర్లగా నియమితులైన పూర్వ వీఆర్ఏల సమావేశం శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. జేఏసీ చైర్మన్‌తోపాటు డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, టీఆర్ఈఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌కుమార్ హాజరయ్యారు. లచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఉద్యోగ సంఘాల వ్యవస్థలను కాపాడే ఉద్యోగస్తుల భద్రతే కేంద్రంగా ఉద్యమాలు చేయాలన్నారు. సమావేశంలో వార్డు అధికారుల సంఘం రాష్ట్ర నాయకుల మల్లారం అర్జున్, లక్ష్మినారాయణ, జనార్దన్, ప్రభాకర్, లింగరాజు, ప్రియాంక, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

దేశ రెండో రాజధానిగా చేయాలి

విలేకరులతో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 6: హైదరాబాద్‌ను దేశ రెండో రాజధానిగా చేయాలని దక్షిణ భారత రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. లక్ష్య సాధన దిశగా తాము ముందుకుసాగుతామని చెప్పారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా తార్నాకలోని జేఏసీ కేంద్ర కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు బెంచ్‌ను చెన్నైలో ఏర్పాటు చేయాలని కోరారు. దళిత బహుజనులకు జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లతో పాటు అన్ని రంగాల్లో వర్గీకరణ ద్వారా పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలోనే తాను ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సదస్సు నిర్వహించినట్లు గుర్తు చేశారు. దక్షిణాధి అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. దీక్షలో ఓయూజేఏసీ నేతలు మందాల భాస్కర్, వేల్పుల సంజయ్, గడ్డం అశోక్, గణేశ్, మాతంగి ఓదేలు నాయుడు, పవన్ కుమార్, డాక్టర్ విప్లవ, శంకర్, సుంకే సంపత్, పారిజాత, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల కూల్చివేత

కూల్చివేతలను పర్యవేక్షిస్తున్న ట్రాఫిక్ డీసీపీ రాహుల్, ఏసీపీ శంకర్ రాజు

బొల్లారం, డిసెంబర్ 6: కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు పరిధిలోని లోతుకుంట నుంచి రాష్ట్రపతి నిలయం రోడ్డులో వెలిసిన అక్రమ కట్టడాలను, ఫుట్‌పాత్‌లను శుక్రవారం కంటోన్మెంట్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కూల్చివేశారు. ట్రాఫిక్ డీసీపీ రాహుల్ మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లు, రహదారులను ఆక్రమించి వాహనదారులకు, పాదాచారులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తున్న అక్రమ వ్యాపార సముదాయాలను తొలగించినట్లు తెలిపారు. కొన్నాళ్లుగా ఈ మార్గంలో లోతుకుంట కూడలి వద్ద, ప్రధాన రహదారికి ఇరువైపులా ఆక్రమణలు చేయడంతో పాటు, యథేచ్ఛగా వ్యాపారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో కఠినంగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు.

పద్మారావునగర్‌లో

ఉస్మానియా యూనివర్సిటీ: చిలకలగూడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పద్మారావు పార్కు నుంచి స్కంధగిరి ఆలయం వరకు డ్రైవ్‌లో భాగంగా ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించారు. చిల్లర వ్యాపారులు, తోపుడు బళ్లను ఖాళీ చేయించి, ఆక్రమణలన్నింటినీ తొలగించారు. పాదచారులు, ప్రయాణికులకు అసౌకర్యం కలిగిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, జరిమానా విధించారు.

మైక్రోబయాలజీ విభాగం హెడ్‌గా ప్రొఫెసర్ బీమా

ప్రొఫెసర్ బీమాను సన్మానిస్తున్న అధ్యాపకులు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 6: ఓయూ మైక్రోబయాలజీ విభాగం హెడ్‌గా ప్రొఫెసర్ బీమా నియమితులయ్యారు. ఆయన ప్రస్తుత హెడ్ ప్రొఫెసర్ సందీప్త బూర్గుల నుంచి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. కార్యక్రమంలో మైక్రోబయాలజీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ హమీదా బీ, డాక్టర్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నూతన పాలక మండలి ప్రమాణం

మారేడ్‌పల్లి, డిసెంబర్ 6: వెస్ట్ మారేడ్‌పల్లిలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం శుక్రవారం ఆలయం ఆవరణలో ఘనంగా జరిగింది. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ అండాలు పాలక మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ చైర్మన్‌గా రేపాల వెంకటేశ్వర్లు, సభ్యులుగా పి.నర్సింగ్‌రావు, ఎం.రామ్మోహన్, కె.పరమేశ్, కె.పద్మజ, పి.బాల్‌రాజ్, పి.శ్రీనివాస్, ఎక్స్ ఆఫీషియల్ సభ్యుడు టి.రాజేశ్వరశర్మ నియమితులైయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రెండోసారి ఆలయ చైర్మన్‌గా నియమితులు కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ అరుణకుమారి, భక్తులు పాల్గొన్నారు. కాగా నేడు సుబ్రహ్మణ్య స్వామి షష్టి మహోత్సవ వేడుకలను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ, చైర్మన్ వెల్లడించారు.

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 6: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అధ్యాపకుల వేతన బకాయి సమస్యను పరిష్కరించినందుకు ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్‌కుమార్‌నాయక్‌ను ఓయూ టీచర్స్ అసోసియేషన్ (ఔటా) ప్రతినిధులు కలిసి ఘనంగా సన్మానించారు. పలువురు మాట్లాడుతూ సమస్య పరిష్కరించడం తమకు గొప్ప ఊరటగా అభివర్ణించారు. ఓయూ అధ్యాపకుల సంక్షేమం పట్ల అధికారులు చూపుతున్న శ్రద్ధ గొప్పదని అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు మనోహర్, సురేందర్‌రెడ్డి, కిషన్, మురళీధర్‌రెడ్డి, శ్రీను నాయక్, రామకృష్ణ, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూ వీసీని సన్మానిస్తున్న ఔటా ప్రతినిధులు

అంబేద్కర్‌ను స్మరించుకున్న నాయకులు

బోయిన్‌పల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నేత ఎంఎన్ శ్రీనివాసరావు, తదితరులు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 6: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ అధ్యక్షుడు ఆలకుంట హరి ఆధ్వర్యంలో తార్నాక డివిజన్ లాలాపేట, ఇసుకబావి, మాణికేశ్వరీనగర్ లోని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు నాగరాజుగౌడ్, ఎర్ర నాగు, రాజేశ్ వైష్ణవ్, ఇసుకబావి లింగం, కృష్ణస్వామి, మల్లికార్జున్, పరుశురాం, మహేశ్, ఖాజా, డెంజిల్, ప్రశాంత్, పటేల్, చిన్న మల్లి, వేముల మల్లేశం, సుధాకర్, కిరణ్, నూనె కృష్ణ, వనజ, లత, చంద్రకళ పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థి నాయకులు

బౌద్ధనగర్ పార్సిగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు డప్పు మల్లికార్జున్, గ్యార శ్రీహరి, ప్రశాంత్, శివప్రసాద్, యాదగిరి, పవన్‌గౌడ్, చంటి, సాయికుమార్, మహేశ్ పాల్గొన్నారు. లా కళాశాల ఆవరణలోని అంబేద్కర్ విగ్రహంతో పాటు ఆర్ట్స్ కళాశాల ఆవరణలో అంబేద్కర్ చిత్రపటాలకు బీఆర్ఎస్వీ, బీఎస్ఎఫ్, ఎంఎస్యూ, ఏఐఎస్ఎఫ్, ఎంఎస్ఎఫ్-టీఎస్ సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

నివాళులర్పించి బీఆర్ఎస్ నేతలు

మారేడ్‌పల్లి: కంటోన్మెంట్ నాలుగో వార్డు పికెట్ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏఎల్ ఆనంద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర బేవరేజెస్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ నివాళర్పించారు. బీఆర్ఎస్ నాయకులు రావుల సతీష్, శేఖర్, సురేశ్, విజయ్, భరత్, ఆనంద్, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముషీరాబాద్: బీఆర్ అంబేద్కర్ వర్ధంతి శుక్రవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా జరిగింది. పలు కూడళ్లు, బస్తీల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలను నెమరువేసుకున్న నేతలు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నేతలు ఎంఎన్ శ్రీనివాస రావు, సిరిగిరి శ్యామ్ వేర్వేరుగా నివాళులర్పించారు.

కంటోన్మెంట్: బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని న్యూ బోయిన్‌పల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు

అమీర్‌పేట్: అమీర్‌పేట్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు గొలుసుల సత్యనారాయణ, గుడిగె శ్రీనివాస్‌యాదవ్, ఆంజనేయులు తదితరులు.

బొల్లారం: కంటోన్మెంట్ ఏడో వార్డు పరిధి లాల్‌బజార్‌లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అధ్యక్షుడు పీవై మల్లేశ్, చైర్మన్ జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి డప్పుల చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ జయశీలన్, రాజేందర్, వినీత తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి: కవాడిగూడ పూల్‌బాగ్‌లో బీఆర్ఎస్ నాయకుడు కల్వ గోపి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరైన నివాళులర్పించారు. నాయకులు మధు, విఠల్, నారాయణ, యాదగిరి, రామ్, కృష్ణ, రాములు తదితరలు పాల్గొన్నారు.

సికింద్రాబాద్: సికింద్రాబాద్‌లో అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు నివాళులర్పించారు. సీతాఫల్‌మండి చౌరస్తాలో కార్పొరేటర్ హేమ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సీతారాం, బీఆర్ఎస్ నాయకులు లలిత, లక్ష్మి పాల్గొన్నారు.

అడ్డగుట్ట: మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత స్థానిక నేతలతో కలిసి మెట్టుగూడ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు

సీతాఫల్‌మండిలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

బాక్సింగ్‌లో అఖిల్‌కు బంగారు పతకం

బంగారు పతకం సాధించిన అఖిల్

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 6: ఓయూ ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో పి.అఖిల్ బంగారు పతకం సాధించాడు. త్వరలో పంజాబ్ రాష్ట్రంలో జరుగనున్న ఆల్ ఇండియా యూనివర్సిటీస్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో అఖిల్ ఓయూ తరపున పాల్గొ